ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 21.10.2024 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. విధి నిర్వహణలో మరణించిన పోలీస్ అధికారుల కుటుంబాలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నూతన పరిహారం ప్రకటించారు.
2. పౌర విమానయాన శాఖ పలు భాగస్వామ్యులతో సంప్రదింపుల తర్వాత బూటకపు బెదిరింపు ఫోన్ కాల్స్ అరికట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోనున్నదని పౌర విమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు.
3. జిహెచ్ఎంసి పరిధిలో అత్యవసర విద్యుత్ పునరుద్ధరణ సేవలకు TGSPDCL కు చెందిన ప్రత్యేక వాహనాలను తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈరోజు జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు.
4. కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్సూఖ్ మాండవీయ ఈరోజు న్యూఢిల్లీలో అసంఘటిత కార్మికుల సమస్యలకు ఏకైక పరిష్కార వేదికగా ఈ-శ్రమ్ పోర్టల్ ను ప్రారంభించారు.

**CM POLICE:**

రాష్ట్రంలోని పోలీసు బలగాలు దేశంలోనే చట్ట అమలు చేసే సంస్థలకు ఆదర్శప్రాయంగా నిలిచాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు ఆయన గోషామహల్ లోని శివకుమార్ లాల్ పోలీస్ స్టేడియం వద్ద అమరవీరుల స్మారక స్థూపం వద్ద ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ శాంతిభద్రతలు రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని ప్రముఖంగా ప్రస్తావించారు. శాంతిభద్రతలు క్షీణించిన ప్రాంతాలకు పెట్టుబడులు రావని ఆయన అన్నారు. శాంతి భద్రతల నిర్వహణలో తెలంగాణ

పోలీసులు రాజీలేని నిబద్ధతతో తమ ప్రాణాలను సహితం పణంగా పెట్టి పనిచేస్తున్నారని ఆయన అభినందించారు. అమరులైన పోలీస్ అధికారుల కుటుంబాలకు ప్రభుత్వం తమ మద్దతును అందజేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. K S వ్యాస్, పరదేశి నాయుడు, ఉమేష్ చంద్ర, కృష్ణ ప్రసాద్ లాంటి అధికారులు విధి నిర్వహణలో శాంతిభద్రత కాపాడటంలో తమ ప్రాణాలను త్యాగం చేసి ఆదర్శంగా నిలిచారని ఆయన గుర్తు చేసుకున్నారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో పోలీసులు సామాజికంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా అప్రమత్తతో ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మాదకద్రవ్యాల అక్రమ సరఫరాను నివారించేందుకు అవసరమైన సహాయాన్ని తమ ప్రభుత్వం నార్కోటిక్స్ బ్యూరోకు అందిస్తుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు . ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విధి నిర్వహణలో మరణించిన పోలీస్ అధికారుల కుటుంబాలను ఆదుకునేందుకు నూతన పరిహారం ప్రకటించారు. ఈ కొత్త నిబంధనల ప్రకారం – విధి నిర్వహణలో ఒక ఐపిఎస్, ఎస్పీ ర్యాంకు అధికారి మరణిస్తే వారి కుటుంబానికి 2 కోట్ల రూపాయలు పరిహారంగా లభించనుండగా, డీఎస్పీ, అడిషనల్ ఎస్పీ, అధికారి మరణిస్తే వారి కుటుంబానికి 1 కోటి 50 లక్షల రూపాయలు పరిహారంగా లభిస్తుంది. అదే సమయంలో ఎస్ఐ, సీఐ స్థాయి అధికారి విధి నిర్వహణలో మరణిస్తే వారి కుటుంబానికి కోటి 25 లక్షలు లభించనుండగా, కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్ మరణిస్తే వారి కుటుంబాలకు కోటి రూపాయలు పరిహారంగా లభిస్తుంది. అనంతరం ముఖ్యమంత్రి రంగారెడ్డి జిల్లా, గండిపేట లోని, మంచిరేవుల వద్ద యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ పాఠశాలలో విధుల నిర్వహణలో ఉన్న పోలీసులు, అమరులైన పోలీసుల పిల్లలతో పాటు ఇతర శాఖల్లో కూడా యూనిఫార్మ్ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది పిల్లలకు విద్యను అందిస్తారు.

**MIDDAY UDAN:**

విమానయాన కార్యకలాపాలపై ప్రభావం చూపుతున్న బూటకపు బెదిరింపు ఫోన్ కాల్స్ ను అరికట్టేందుకు భద్రతా, నిఘా యంత్రాంగాలను మరింత పటిష్టపరిచేందుకు అవసరమైన

చర్యలను ప్రభుత్వం తీసుకోనున్నదని కేంద్ర పౌర విమానాయన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. దీంతో పాటు పౌర విమానయాన శాఖ పలు భాగస్వామ్యులతో సంప్రదింపుల తర్వాత బూటకపు బెదిరింపు ఫోన్ కాల్స్ అరికట్టేందుకు చట్టపరమైన చర్యలు తీసుకోనున్నదని ఆయన తెలిపారు. ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన మీడియా ప్రతినిధులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ... తమ ప్రభుత్వం సివిల్ ఎయిర్ క్రాఫ్ట్ నిబంధనలు సివిల్ ఏవియేషన్ యాక్ట్ 1992 కు సవరణ చేయాలని, బెదిరింపు ఫోన్ కాల్స్ ను నేరపూరితమైన చర్యగా పరిగణించాలని ప్రణాళిక చేస్తోందని తెలిపారు. ఉడాన్ పథకం 8 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ పథకాన్ని మరో పదేళ్లు కొనసాగించాలని, మరో కొత్త 50 విమానాశ్రయాలను ప్రారంభించడం లేదా ప్రస్తుతం ఉన్న విమానాశ్రయాల సామర్థ్యాలను విస్తరించాలని ప్రణాళిక చేస్తోందని తెలిపారు. ఆర్ సి ఎస్ ఉడాన్ పథకం కొత్త అవకాశాలకు దేశంలో నూతన అభివృద్ధికి దారులు తెరిచిందని తెలిపారు.

**NSD**

**SC TGPSC:**

వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న 563 గ్రూప్ –1 ఉద్యోగాలను భర్తీ చేయడానికి తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తున్న పరీక్షలపై స్టే ఇవ్వడానికి సుప్రీంకోర్టు నిరాకరించింది. అటువంటి స్టే ఆందోళనలకు దారి తీస్తుందని న్యాయస్థానం పేర్కొంది. ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు జెబి పార్దీవాల, మనోజ్ మిశ్ర లతో కూడిన ధర్మాసనం పిటిషన్ల తరుపున హాజరైన కపిల్ సిబాల్ స్టే ఆర్డర్ కోసమై పట్టుపట్టినప్పుడు పైవిధంగా వ్యాఖ్యానించింది. రాష్ట్రంలో మొదటిసారిగా నిర్వహిస్తున్న ఈ పరీక్షలో ఆశావహ అభ్యర్థులు ఒక అవకాశాన్ని కోల్పోతారని సిబాల్ విజ్ఞప్తి చేశారు. కాగా, పోలీసుల బందోబస్తు మధ్య ఈ మధ్యాహ్నం 2 గంటలకు పరీక్ష ప్రారంభమైంది. ఈ పరీక్షలు అక్టోబర్ 27 వరకు కొనసాగుతుంది. మొత్తం 31 వేల 383 మంది అభ్యర్థులు మెయిన్స్ పరీక్షకు అర్హత సాధించారు.

**DESK**

**BJP:**

సికింద్రాబాద్ లో యువతను వ్యక్తిత్వ వికాస అభివృద్ధి పేరుతో తీవ్రవాద దిశగా ప్రేరేపిస్తూ నెల రోజుల పాటు నుంచి తరగతులు నిర్వహిస్తున్న ముంబైకి చెందిన ఉపన్యాసకుడు మునావర్ జామా అంశాన్ని జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఏ కు అప్పగించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి సూచించాలని రాష్ట్ర బిజెపి శాఖ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ్కు విజ్ఞప్తి చేసింది. పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, ఈటెల రాజేందర్, కొండా విశ్వేశ్వరరెడ్డితో కూడిన బృందం రాజ్ భవన్ లో గవర్నర్ కు ఒక విజ్ఞాపన పత్రం సమర్పించారు. మునావర్ జామా తరగతులకు హాజరైన ఒక వ్యక్తి ఒక ప్రార్ధనా మందిరంలోని విగ్రహ ధ్వంసంలో నిందితుడిగా ఉన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే.

**PN**

**<u>పోలీసు అమరవీరుల దినోత్సవం</u>**

నాగర్ కర్నూల్ జిల్లాలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా జరిగింది. కలెక్టర్ బదావత్ సంతోష్ తో కలిసి జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ పోలీసు అమరవీరులకు నివాళులు అర్పించారు.

జగిత్యాల జిల్లాలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జగిత్యాల పరేడ్ గ్రౌండ్ నిర్వహించిన సంస్కరణ సభలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ - కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొని అమర వీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజల క్షేమం కోసం ప్రాణాలు అర్పించిన వారి త్యాగ్యాన్ని ప్రతీ ఒక్కరు గుర్తుంచుకోవాలని అన్నారు.

వ్యవస్థ సాఫీగా నడవడంలో పోలీసులది కీలకపాత్ర అని , మావోయిస్టులతో, అసాంఘిక శక్తులతో జరిగే పోరులో అమరులైన పోలీసుల త్యాగాలు అజరామరం అని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ పేర్కొన్నారు.

విశ్రాంతి లేకుండా నిరంతరం పనిచేస్తూ విధి నిర్వహణలో ప్రజల కోసం ప్రాణాలర్పించిన పోలీసులను స్మరించుకోవడం మనందరి కర్తవ్యమని జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. రఘునాథపల్లి పోలీస్ స్టేషన్లో అమరవీరుల స్మారక స్థూపం వద్ద పోలీసు అమరవీరులకు పుష్పగుచ్చాలతో ఘనంగా నివాళులు అర్పించారు.
దేశ సరిహద్దు భద్రతకు సైనికుడు ఎంత కీలకమో , రాష్ట్ర భద్రతకు పోలీసు కూడా అంతే కీలకమని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు.
పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ లో పోలీసుల అమరవీర్ల దినోత్సవం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ , ఎస్పి సన్ ప్రీత్ సింగ్ పోలీసు అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించారు.

PTCs - నాగర్‌కర్నూల్, జగిత్యాల, పెద్దపల్లి, జనగామ, నిర్మల్, సూర్యాపేట

**BHATTI:**

జిహెచ్ఎంసి పరిధిలో అత్యవసర విద్యుత్ పునరుద్ధరణ సేవలకు ఉద్దేశించిన TGSPDCL కు చెందిన ప్రత్యేక వాహనాలను తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈరోజు జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. అంబులెన్స్ మాదిరిగా ఈ తరహా వాహనాలతో ప్రజలు మెరుగైన విద్యుత్ సేవలను అందుకుంటారని, దేశంలోనే ఈ తరహా సేవలలో ఇవే మొదటివని ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ లో 57 సబ్ డివిజన్లు ఉండగా, ఒక్కొక్క సబ్ డివిజన్ కు ఒక వాహనాన్ని కేటాయిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ అంతరాయం కలిగినట్లైతే వినియోగదారులు 1912 టోల్ ఫ్రీ నంబర్ కు కాల్ చేస్తే అత్యవసర సేవల ఉద్యోగులు వెంటనే అందుబాటులోకి వస్తారని ఆయన తెలిపారు.

**PN**

**GHMC:**

హైదరాబాద్ నగరంలోని అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించాలని ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత శాఖలను **GHMC** కమీషనర్ ఇలంబర్తీ ఈరోజు సూచించారు. న్యాయస్థానాల్లో ఉన్న అన్ని కేసులను సమీక్షించాలని **GHMC** న్యాయాధికారికి ఆయన సూచించారు. జనన, మరణాల ధృవీకరణ పత్రాలకు సంబంధించి ఆరోగ్య శాఖకు సంబంధించిన ఇతర అంశాలను తరచుగా సమీక్షించాలని ఆయన సూచించారు. **GHMC** ముఖ్య కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పౌరులు తమ సమస్యలను ఇక కార్యక్రమం ద్వారా పరిష్కరించుకోవచ్చని ఆయన హామీ ఇచ్చారు.

**PN**

**<u>కోమటిరెడ్డి వెంకటరెడ్డి</u>**

రాబోయే 15 రోజుల్లో బ్రాహ్మణ , వెల్లేముల ప్రాజెక్టును నీటితో నింపుతామని , అలాగే మరో రెండేళ్లలో ఎస్ఎల్ బిసీ సొరంగాన్ని పూర్తి చేసి నల్లగొండ జిల్లాకు సాగు , తాగునీటి సమస్య లేకుండా చేస్తామని రోడ్లు , భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. నల్గొండ గ్రామీణ మండలం ఖాజీరామారంలో 20 లక్షల రూపాయల ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

పిటిసి, నల్లగొండ

**E-SHRAM:**

కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి మన్సూఖ్ మాండవీయ ఈరోజు న్యూఢిల్లీలో అసంఘటిత కార్మికుల సమస్యలకు ఏకైక పరిష్కార వేదికగా ఈ శ్రమ్ పోర్టల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ శ్రమ్ పోర్టల్ పట్ల కార్మికుల నమ్మకం రోజురోజుకు పెరుగుతోందని, సుమారు 60 నుంచి 90 వేల మంది కార్మికులు ప్రతిరోజు ఈ పోర్టల్ లో నమోదవుతున్నారని తెలిపారు.

**NSD**

**CM-POLICE:** Chief Minister A Revanth Reddy stated that the State's police force has become a model for law enforcement agencies across the country. The Chief Minister paid rich tributes at the Martyrs' Memorial Shiva Shankar Stadium at Goshamahal on the occasion of Police Martyrs' Memorial Day today. During the event, the Chief Minister highlighted the vital role peace and security play in the development of any State and added that investments will not attract into regions lacking law and order. He commended the Telangana Police for their unwavering commitment, even at the cost of their lives, to maintaining security and peace. He said the government reaffirms its support to the families of martyred police officers. He remembered police officers like KS Vyas, Pardesi Naidu, Umesh Chandra, and Krishna Prasad, who became icons of peace and security through their sacrifices. He urged the police to stay alert to societal changes, especially as cybercrime becomes more prevalent. Revanth Reddy reminded Union Home Minister Amit Shah's appreciation of Telangana Police's efforts in fighting cybercrime. He reassured that his government will provide all necessary support to the Narcotics Bureau to control the growing drug menace. He informed plans to establish a Young India Police School with international standards on 50 acres of land to provide a all-round education that includes sports and games. He said government is increasing compensation for the families of officers who die in the line of duty. Chief Minister later laid foundation stone to the Young India Police School at Mancheruvula near Gandipet in Rangareddy district. The School will cater to the children of serving uniform personal police Martyrs and other uniform service departments. MIDDAY 23

**SC-TGPSC:** The Supreme Court today refused to stay ongoing Group I mains examination being conducted by Telangana Public Service Commission to fill up 563 Grade-I posts in various government departments. The Court remarked that any such an order will lead to chaos. A bench comprising Chief Justice D Y Chandrachud and Justices J B Pardiwala and Manoj Misra when senior lawyer Kapil Sibal, appearing for a petitioner, pressed for an interim stay remark. Sibal submitted aspirants would lose out on chance to appear in exam being conducted for the first time in the State. The examination commenced at 2 pm amidst police bandobast. The examination will continue till October 27 for 563 vacancies. A total of 31,383 candidates have qualified for the mains exam. DESK 10

**WEATHER:** Thunderstorm accompanied by lightning and gusty winds is likely to occur at isolated places in all the districts of Telangana during the next 24 hours, Meteorological Centre said today. In a daily weather report the MET office said that light to moderate rain or thundershowers is likely to occur in a few places in the State during the next three days. Heavy rainfall occurred at isolated places in the Kamareddy and Macherial districts of the State during the last 24 hours, the report added. PN 6

**TEMPLE:** Commissioner of Police CV Anand shared a series of videos in an attempt to throw a light on what prompted the police to use force during Secunderabad bandh on Saturday. The Police Commissioner, on X, released three videos, which shows the demonstrators were hurling footwear and attacking police personnel. In a clarification the police Commissioner said as the aggressive mob tried to move ahead by attacking police and rushing towards a place of prayer, the police left with no option, but ordered lathi-charge.The aim of using force was to disperse unruly mob, which despite warning, failed to adhere to instructions of police officials. Fifteen policemen were injured in the attack at Muthyalamma temple on that day he added. X 10

**UDAN:** Union Civil Aviation Minister Ram Mohan Naidu Kinjarapu has said that the government is taking proactive steps to enhance security and vigilance mechanisms to effectively deal with hoax call menace affecting flight operations. He said government is in consultation with stakeholders and that the Civil Aviation Ministry is looking to take legislative actions on hoax calls. He emphasized that safety of passengers is highest priority for the government. Addressing the media in New Delhi today, the Minister said the government is planning to amend the Aircraft Security Rules and Suppression of Unlawful Acts Against the Safety of Civil Aviation Act, 1982, and is considering making hoax calls a cognizable offense. On the completion of 8 years of UDAN scheme, the Minister said, the government is envisioning taking UDAN scheme forward for 10 years and planning to start 50 more airports or enhance the capacity of existing airports. He said that the RCS UDAN scheme has unlocked opportunities and new growth potential in the country. NSD 14

**ALL INDIA RADIO : HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN 21st Oct, 2024**

**SDP:HR (Released at 17:08) PAGE NO: 03**

**BHATTI:** Telangana Deputy Chief Minister Mallu Bhatti Vikramarka today flagged off TGSPDCL special vehicles meant for restoration of emergency power

services in GHMC jurisdiction. After launching the vehicles, Bhatti said that the public could receive better power services from the special vehicles launched on the lines of ambulances, a first-of-its kind initiative in the country. Currently, there are 57 sub-divisions in Hyderabad and one vehicle would be allocated to each sub-division, the deputy chief minister said. In case of interruption in power supply, consumers could call 1912 toll free number and emergency services personnel would attend it immediately, he said. PN 9

**ADD CM-POLICE:** On the occasion Chief Minister announced a revised ex gratia package for families of police officers in the event of their death in the line of duty. Under new provisions, the family of an IPS or SP rank officer will receive 2 crore rupees while the families of DSPs and Additional SPs will be entitled to 1.50 crore rupees. The dependents of Station House Officers (SHOs) and Sub-Inspectors (SIs) will receive 1.25 crore rupees and families of head constables and constables will be eligible for 1 crore rupees in compensation. MIDDAY 7

**GHMC:** GHMC commissioner Ilambarthi today asked concerned departments to pay special attention and to focus on illegal constructions in the city. He also asked the civiv body's legal officer to review all court cases. He added that issues pertaining to the birth and death certificates and all other matters related to health department should be regularly reviewed. Speaking at a Prajavani program organized at the Greater Hyderabad Municipal Corporation (GHMC) head office, the commissioner also assured citizens of taking up their issues. The GHMC commissioner said that the respective authorities should take special initiative in solving the problems of the people, said a GHMC press release. PN 9

**BJP:** The BJP State unit has urged State Governor Jishnu Dev Varma to direct the State Government to hand over the issue of Mumbai-based speaker Munawar Zama holding a month-long session to radicalize youth on the pretext of personality development sessions in Secunderabad, to National Investigation Agency (NIA). A delegation led by BJP MPs M Raghunandhan Rao, Eatala Rajender and Konda Vishweshwar Reddy today submitted a representation to the Governor at Raj Bhavan. It may be recalled accused in the case of desecration of idol at a place of worship attended the session held by Munawar zama.PN8



**e-SHRAM:** Labour and Employment Minister, Dr. Mansukh Mandaviya launched the eShram, One Stop Solution for Unorganized Workers, in New Delhi today. Speaking at the event, the Minister emphasized the growing trust of workers in the

eShram portal and said that every day around sixty to ninety thousand workers are joining the platform. Mandaviya further added that the platform will provide seamless access to different social security schemes to the unorganized workers. He urged all unorganized workers to register on the portal and take advantage of the various welfare schemes designed for their benefit. NSD8

**HEADLINES**

1. On the occasion of Martyr's day Chief Minister announces a revised ex gratia package for families of police officers in the event of their death in the line of duty..
2. Union Civil Aviation Minister says government is taking proactive steps to enhance security and vigilance mechanisms to effectively deal with hoax call menace affecting flight operations.
3. Deputy Chief Minister Mallu Bhatti Vikramarka flags off TGSPDCL special vehicles for restoration of emergency power services in GHMC jurisdiction.
4. Union Labour and Employment Minister, Dr. Mansukh Mandaviya launches eShram, One Stop Solution for Unorganized Workers, in New Delhi.

**ORDER**

CM POLICE – ADD CM POLICE – UDAN — SC TGPSC -

**BREAK**

BHATTI - TEMPLE – BJP – e SHRAM – GHMC - WEATHER – OTHER ITEMS IF ANY…